

అద్వితీయం ప్రగతి పథం

రెండేళ్లలో మెజారిటీ నియోజకవర్గాలకు భారీగా నిధులు

- శంకుస్థాపనలు చేసినా.. కొన్ని పనుల ప్రారంభంలో జాప్యం
- సీసీరోడ్లు, డ్రైనేజీలకు భారీగా ఖర్చు.. పట్టణాభివృద్ధికి ప్రణాళికలు
- ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరైనా ప్రారంభం కాని నిర్మాణాలు
- పీయూకు ఇంజనీరింగ్, లా కాలేజీలు.. పాలమూరుకు ట్రిపుల్ ఐటీ
- మహబూబ్‌నగర్‌కు నవోదయ.. వనపర్తి జిల్లాకు కేంద్రీయ పాఠశాల
- పట్టాలెక్కుతున్న మక్తల్‌- 'పేట'- కొడంగల్ ఎత్తిపోతల పథకం

మహబూబ్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరి రెండేళ్లవుతోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మొత్తం 14 అసెంబ్లీ స్థానాలు ఉంటే.. 12 స్థానాల్లో ప్రజలు పార్టీ అభ్యర్థులను గెలిపించారు. వారి మద్దతుతో రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక.. పార్లమెంట్ ఎన్నికల నుంచి మొదలుకుని ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికల వరకు 20 కంటే ఎక్కువగానే ఆయన ఉమ్మడి పాలమూరు జిల్లాలో పర్యటించారు. ప్రతీసారి ఏదో ఒక అభివృద్ధి పని శంకుస్థాపనకు పూనుకుంటున్నారు. మొదటగా తన నియోజకవర్గం కొడంగల్‌లో రూ.5 వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేసుకున్నారు. తన చిరకాల కోరిక అయిన మక్తల్‌- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రూ.5 వేల పైచిలుకు కోట్లు మంజూరు చేసుకుని, పనులకు ఇటీవల మక్తల్‌లో శంకుస్థాపన చేశారు. అలాగే మక్తల్ నుంచి నారాయణపేట రోడ్డుకు రూ.200 కోట్లు, భీమా కాలువల పునరుద్ధరణకు రూ.100 కోట్లు, ఆత్మకూరు ఆస్పత్రిలో వంద పడకల ఆస్పత్రి ఇలా.. ఆ ఒక్కరోజే మక్తల్ నియోజకవర్గంలో రూ. వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

భారీగా నిధులు మంజూరు

ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఒక్క అలంపూర్, నాగర్‌కర్నూల్ మినహా అన్ని నియోజకవర్గాలను సీఎం చుట్టేశారు. మెజారిటీ నియోజకవర్గాలకు భారీగా నిధులు మంజూరయ్యాయి. సంక్షేమ పథకాలు కాకుండా వనపర్తికి రూ.1,457 కోట్లు, కల్వకుర్తికి రూ.1,176 కోట్లు, మక్తల్‌కు రూ.1,038 కోట్లు, మహబూబ్‌నగర్‌కు సుమారు రూ.1,500 కోట్లు, దేవరకద్రకు రూ.1,000 కోట్లు, జడ్చర్లకు సుమారు రూ.1,000 కోట్లు మంజూరయ్యాయి. నారాయణపేట జిల్లాకు రూ.751 కోట్ల వరకు నిధులు వచ్చాయి. అచ్చంపేట నియోజకవర్గానికి సుమారు రూ.500 కోట్లు, కొల్లాపూర్ నియోజకవర్గానికి రూ.895 కోట్ల వరకు నిధులు ఇచ్చారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు

(మిగతా 6లో..)



కురుమూర్తి స్వామి దేవస్థానం వద్ద కొనసాగుతున్న ఘాట్ రోడ్డు పనులు



వనపర్తిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి(ఫైల్)

అభివృద్ధే లక్ష్యం



కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు నన్ను 6 పర్యాయాలుగా ఆదరించి ఈ ప్రాంత ఎమ్మెల్యేగా గెలిపించారు. ఏమిచ్చినా ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోలేను. నా శ్వాస ఉన్నంత వరకు కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజా పాలనలో భాగంగా ఇప్పటికే రెండేళ్లలో రూ.800 కోట్ల నిధులు మంజూరు చేయించి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాను. భవిష్యత్ రోజుల్లో పాలమూరు జిల్లాలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ నియోజకవర్గం అనే స్థాయిలో నిలబెడతా.

- జూపల్లి కృష్ణారావు, మంత్రి, కొల్లాపూర్

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



మక్తల్ నియోజకవర్గాన్ని రాబోయే మూడేళ్లలో ఆత్మకూర్, మక్తల్ రెవెన్యూ డివిజన్, నియోజకవర్గంలో బీటీరోడ్లు, సీసీ రోడ్లు పెద్ద ఎత్తున నిర్మాణం చేస్తాం. ఈ ప్రాంతంలో కృష్ణమ్మ చెంతనే ఉండటంతో ఎత్తిపోతల పథకాలు అందించి సాగునీరందించేందుకు కృషి చేస్తా. సంగంబండ వద్ద చేపల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ముంపు గ్రామాల్లో అన్ని హంగులతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. నియోజకవర్గ సంక్షేమంకోసం ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులైనా మంజూరు చేయిస్తాను.

- వాకిటి శ్రీహరి, మంత్రి, మక్తల్




మధ్యాహ్నం మాంసాహారం.. రాత్రికి మందు

- అభ్యర్థులకు సండే ఎఫెక్ట్
- మొదటి విడత ఎన్నికల గ్రామాల ఓటర్లకు ఫుల్ దావత్
- పోటీ గట్టిగా ఉన్నచోట తెగనున్న పొట్టేళ్లు

మహబూబ్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల మొదటి, రెండు విడతలకు సంబంధించి ఉప సంహరణ పూర్తయి, గుర్తులు కేటాయించడంతో ఆయా గ్రామాల్లో ప్రచారం జోరందుకుంది. అభ్యర్థులు ఇంటింటి ప్రచారం చేస్తూ, మద్దతు కూడగడుతున్నారు. ఈ నెల 11న గురువారం మొదటి విడత ఎన్నికలు జరుగనున్నందున ఆ అభ్యర్థులకు నేడు ఆదివారం సందర్భంగా ఖర్చు గట్టిగానే ఉండనుంది. ఇప్పటి దాకా పప్పన్నంతో నెట్టుకువచ్చిన అభ్యర్థులకు.. ఆదివారం చాలా చోట్ల మాంసాహారం పెట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మధ్యాహ్నం చికెన్ రైస్, చికెన్ బిర్యానీ లేదంటే పోటీ గట్టిగా ఉన్నచోట పొట్టేళ్లు తెగనున్నాయి. రాత్రికి మందు దావత్‌లు ఇచ్చేందుకు అభ్యర్థులు రెడీ అవుతున్నారు. ఆదివారం రోజంతా దావత్‌లు సాగనున్నాయి. యువతకు కాటన్లకొద్దీ బీర్లు తీసుకెళ్తున్నారు. రోజూ చీప్ లిక్కర్ తాగేవాళ్లు కూడా బ్రాండ్ మారుస్తున్నారు. బీర్ తాగని వాళ్లు కూడా అవి కావాలంటున్నారు.

ఉదయం 6 గంటల నుంచే

అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచే ఇంటింటి ప్రచారం మొదలవుతోంది. టీ తాగి ప్రచారానికి వెళ్తున్నారు. 9 గంటల వరకు తిరిగిన తరువాత బయట నుంచి తెప్పించిన టిఫిన్ లేదంటే పోటీ చేసే అభ్యర్థుల ఇళ్లవద్ద ఉప్మా లేదా ఉగ్గాని వంటి టిఫిన్లు వెంట తిరిగిన వాళ్లకు పెడుతున్నారు. తరువాత మళ్లీ ప్రచారం చేశాక, మధ్యాహ్నం భోజనం చేయిస్తున్నారు. 3 గంటలకు ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోతున్నారు. సాయంత్రం 6 గంటలకు మళ్లీ ప్రచారం ప్రారంభిస్తున్నారు. 9 గంటల వరకు ప్రచారం చేశాక, ఇంటికి వెళ్ళేవారికి ఒక క్వార్టర్ ఇచ్చి పంపుతున్నారు. ఉదయం, మధ్యాహ్నం కన్నా సాయంత్రం ప్రచారానికి వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వెంట తిరిగే మహిళకు రోజూ రూ.300 నుంచి రూ.400 చొప్పున కూలీ మాట్లాడుకుంటున్నారు. సీసీకుంట మండలం పెద్దవడ్డేమాన్, అమ్మాపూర్‌లో దాదాపుగా ఇదేరకమైన ప్రచారం సాగుతోంది.



తలపడుతున్న మహబూబ్‌నగర్, నిర్మల్ జట్లు

క్రీడల్లో గెలుపోటములు సహజం

- కబడ్డీలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటాలి
- మునిసిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్

6

పేలిన ఫ్రిడ్జి సిలిండర్

- ఇద్దరు మహిళలు, ఓ చిన్నారికి తీవ్ర గాయాలు 7
- గద్వాల జిల్లా ధరూరులోని ప్రధాన రహదారిలో ఘటన

నామినేషన్లు నిల్

7

- జడ్చర్ల మండలంలో ఒక సర్పంచ్, 7 వార్డుల పరిస్థితి

చంద్రమ్మ కుటుంబమా.. మజాకా

- నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం తెలుగుపల్లిలో వారే ప్రజాప్రతినిధులు 7
- గ్రామ పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి వారిదే అధికారం
- ఆ కుటుంబాన్ని ప్రసన్నం చేసుకునేందుకు పార్టీల పోటీ

ఏకగ్రీవాల జోరు

- రెండో విడతలో నాలుగు జిల్లాల్లో 41 పంచాయతీలు ఎన్నిక

7

ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్

నారాయణపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా రెండో విడత పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి సమక్షంలో శనివారం నిర్వహించారు. కలెక్టర్ చాంబర్‌లో ర్యాండమైజేషన్ చేశారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికేతర సిబ్బందిని ఎంపిక చేశారు. జిల్లాలోని 95 గ్రామ పంచాయతీలకు గాను సర్పంచ్ స్థానాలు 900, వార్డు స్థానాలకు 904 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేశారు. అందు కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ర్యాండమైజేషన్ చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీపీవో సుధాకర్‌రెడ్డి, డీఈవో గోవిందరాజులు, డీపీఆర్‌ఓ రషీద్ పాల్గొన్నారు.



ర్యాండమైజేషన్ చేస్తున్న నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఉత్తమ హోంగార్డులకు ప్రశంసా పత్రాలు



మాట్లాడుతున్న నారాయణపేట ఎస్పీ వినీత్

- నారాయణపేట ఎస్పీ వినీత్

నారాయణపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 63వ హోం గార్డుల రైజింగ్ డేను శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ హోం గార్డులకు ఎస్పీ ప్రశంసా పత్రాలను అందించారు. పరేడ్ అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో హోంగార్డులతో ఎస్పీ మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజా భద్రత, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల నిర్వహణ వంటి కీలక రంగాల్లో హోం గార్డులు పోలీస్ శాఖలో అంతర్భాగంగా పని చేస్తున్నారన్నారు. నిబద్ధతతో అద్భుత సేవలు అందిస్తున్నారని అన్నారు. నేరాల నివారణలో, కమ్యూనిటీ పోలీసింగ్‌లో, అత్యవసర సేవల్లో వారి పాత్ర అపారమైందన్నారు. హోంగార్డుల ఆరోగ్యం, ఫిట్‌నెస్, టీమ్ స్పిరిట్ పెంపునకు గాను వాలీబాల్, కబడ్డీ, 100 మీటర్ల రన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించామని చెప్పారు. గెలుపొందిన వారికి, పోలీసు శాఖలో బాగా పని చేసిన వారికి ఎస్పీ మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య పాల్గొన్నారు.

ఎన్నికలు పూర్తయ్యే వరకు కోడ్ అమలు

- మూడు విడతల ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని గ్రామాల్లో..
- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు జిల్లాలో కోడ్(ఎన్నికల ప్రవర్తన నియమావళి) అమలులో ఉంటుందని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి శనివారం తెలిపారు. మొదటి దశ పోలింగ్‌తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో కోడ్ అమల్లోనే ఉంటుందన్నారు. మూడవ దశ ఎన్నికలు పూర్తయిన తర్వాతనే కోడ్ తొలగిపోతుందని తెలిపారు. అందువల్ల మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలన్నారు. ఏగ్రీవమైన గ్రామ పంచాయతీలలో సైతం కోడ్ అమలవుతుందన్నారు. అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

దక్షిణాఫ్రికా అతిథులొచ్చారు..

క్లిక్.. క్లిక్..

నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కాచ్‌వార్‌కు అతిథులొచ్చారు. గ్రామంలోని చెరువులో నలుపు, సగం నలుపు.. సగం తెలుపు రంగు కొంగలు కనిపించాయి. నీటిలోని క్రిమి కీటకాలను తింటూ సందడి చేశాయి. దక్షిణాఫ్రికా ప్రాంతంలో ఉండే నల్ల కొంగలు ఈ ప్రాంతానికి ఏటా శీతాకాలంలో వచ్చి వెళ్తుంటాయని నారాయణపేట అటవీశాఖ రేంజ్ అధికారి కమాలొద్దీన్ తెలిపారు. ఇవి ఇక్కడే ఉండేలా అటవీ శాఖ పరంగా అవసరమైన ఆహారాన్ని అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

- నారాయణపేట, (ఆంధ్రజ్యోతి)




క్యాచ్‌వార్ చెరువులో సందడి చేస్తున్న కొంగలు

పోలీసుల అత్యుత్సాహం

- ఎస్‌బీఐలో గోల్డ్ లోన్ తీసుకున్న రైతు డబ్బులు సీజ్
- ఇంత డబ్బు ఎందుకు తీసుకున్నావని బెదిరింపులు
- విషయం కలెక్టర్‌కు తెలియడంతో సీరియస్
- బాధితుడికి అందజేత

6

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా చికెన్ సెంటర్స్ అసోసియేషన్

నేటి చికెన్ ధరలు

ఫామ్ లైవ్	: 141.00
హోల్ సేల్	: 149.00
డ్రెస్డ్	: 254.00
స్కిన్ లెస్	: 277.00

రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టొద్దు



అన్నాసాగర్‌లో గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్పీ జానకి

- మహబూబ్‌నగర్ ఎస్పీ

భూత్పూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించుకోవాలని ఎస్పీ జానకి చెప్పారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే నేరమని అన్నారు. శనివారం ఆమె మండలంలోని పోతులమడుగు, అన్నాసాగర్, తాటికొండ గ్రామాల్లో ప్రజలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రచారం చేస్తున్న అభ్యర్థులు, కార్యకర్తలు, నాయకులు ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. ప్రతీ పౌరుడు బాధ్యతగా వ్యవహరించి, ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేయాలన్నారు. అభ్యర్థులు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయొద్దన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐసీ రామకృష్ణ, ఎస్‌ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా చక్రతీర్థ స్నానం

మక్తల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో పడమటి ఆంజనేయ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం స్వామివారికి కోనేరులో చక్రతీర్థ స్నానం చేయించారు. మూడు దశాబ్దాల తర్వాత స్వామివారికి కోనేరులో స్నానం చేయించారు. సాయంత్రం 6 గంటలకు అశ్వ వాహన సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని, పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రాణేషాచారీ, ఈవో కవిత, ఆలయ సిబ్బంది శ్రీనివాసులు, రజినీకాంత్ పాల్గొన్నారు.



ఆంజనేయ విగ్రహానికి చక్రతీర్థ స్నానం చేయిస్తున్న అర్చకులు



తిలకిస్తున్న భక్తులు

అద్వితీయం.. ప్రగతి పథం

రెండేళ్లలో రూ.1500 కోట్లతో అభివృద్ధి చేశా



మహబూబ్‌నగర్‌లో గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి జరుగుతోంది. రెండేళ్లలోనే రూ.1500 కోట్లతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాం. ట్రిపుల్ ఐటీని రూ.500కోట్లతో చేపడుతున్నాం. నగరంలోని ప్రధాన సమస్య అయిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి కల్పన కోసం రూ.824 కోట్లు మంజూరయ్యాయి. రూ.64 కోట్లతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్, రూ.200 కోట్లతో నగరంలో సీసీరోడ్లు, యూజీడీ, పార్కులను అభివృద్ధి చేశాం. భవిష్యత్ మూడేళ్లలో నగరానికి రింగ్‌రోడ్డు ఏర్పాటు చేస్తాం.

- యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్

ఆరు గ్యారెంటీల అమలు అంతంతే..



కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఏవి పూర్తిగా అమలు కాలేదు. అమలైన మహాలక్ష్మి పథకం గ్రామీణ మహిళలకు దూరం చేశారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ రాలేదు. తుమ్మిళ్ల కింద రిజర్వాయర్లు, నెట్టెంపాడు కింద 99,100 ప్యాకేజీలు పూర్తి కాలేదు. రోడ్డు నరకానికి రహదారులుగా మారాయి. అయినా రేవంత్‌రెడ్డి మొద్దునిద్ర వీడటం లేదు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.

- విజయుడు, ఎమ్మెల్యే, అలంపూరు

పదేళ్లలో చేయని అభివృద్ధి రెండేళ్లలోనే చేశాం



పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో చేయలేని అభివృద్ధి పనులను రెండేళ్లలోనే చేశాం. భావితరాలకు గుర్తుండేలా రాష్ట్ర అభివృద్ధితో పాటు అచ్చంపేట నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తాం. విద్య, వైద్యంతో పాటు సాగు, తాగునీరు అందించి ఈ ప్రాంత ప్రజలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం.

- డాక్టర్ వంశీకృష్ణ, ఎమ్మెల్యే, అచ్చంపేట

(5వ పేజీ తరువాయి)

తక్కువగా మంజూరయ్యాయి.

శంకుస్థాపనలు చేసినా..

వస్తున్న జీవోలు, జరుగుతున్న శంకుస్థాపనలను బట్టి నియోజకవర్గాలకు భారీగా నిధులు మంజూరైనప్పటికీ.. చాలావరకు పనులు టెండర్లు దాటి ముందుకుపోవడం లేదు. ప్రతీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. కొన్ని టెండర్ల దశల్లో ఉండగా.. మరికొన్ని టెండర్ల వరకు కూడా చేరుకోవడం లేదు. అయితే టీయూఎఫ్ఐడీసీ, యూఐడీసీ కింద పట్టణాలకు మంజూరైన నిధులతో చాలావరకు సీసీ రోడ్లు, ఓపెన్ డ్రెయినేజీలు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలు పూర్తి చేశారు. మహబూబ్‌నగర్ మునిసిపాలిటీని కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడంతో కేంద్ర సహకారంతో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, తాగునీటి సరఫరా వ్యవస్థ బలోపేతానికి రూ.824 కోట్ల వరకు నిధులు మంజూరయ్యాయి. అలాగే అమృత్ పథకం కింద రూ.226 కోట్లు వచ్చాయి.

సీసీ రోడ్లు, డ్రెయినేజీలపై ఎమ్మెల్యేలు ఫోకస్

ఈ రెండేళ్లలో ప్రధానంగా సీసీ రోడ్లు, డ్రెయినేజీలపై ఎమ్మెల్యేలు ఫోకస్ పెట్టినట్లు స్పష్టమవుతోంది. పంచాయతీల్లో కూడా ఉపాధిహామీ మెటీరియల్ కాంపోనెంట్ కింద సీసీ రోడ్లు, డ్రెయినేజీలు భారీగానే నిర్మించారు. ఇప్పుడు కొత్త పాలకవర్గాలు వస్తే మరిన్ని నిధులు మౌలిక వసతుల కోసం వెచ్చించే అవకాశం ఉంది. ప్రతీ నియోజకవర్గానికి అమృత్ పథకం కింద తాగునీటి వ్యవస్థ బలోపేతానికి కేంద్రం నుంచి నిధులు మంజూరయ్యాయి.

కొత్త విద్యాసంస్థలు..

కొత్తగా ఆసుపత్రుల మంజూరుతోపాటు ఎక్కువగా కొత్త విద్యా సంస్థలు ఈ రెండేళ్లలో ఎక్కువగానే మంజూరయ్యాయి. ఉమ్మడి జిల్లాలో మెజారిటీ నియోజకవర్గాల్లో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు, మహబూబ్‌నగర్‌కు ట్రిపుల్ ఐటీ మంజూరు అయ్యింది. పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్, లా కాలేజీలు, కొడంగల్ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీ, గద్వాల, నారాయణపేట మెడికల్ కాలేజీలకు అనుమతులు వచ్చాయి. జడ్చర్లలో నవోదయ విద్యాలయం, వనపర్తికి కేంద్రీయ విద్యాలయం మంజూరైంది. నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు రెండూ ఎంపీల సహకారంతో మంజూరైనట్లు చెప్పొచ్చు. కృష్ణా-వికారాబాద్ రైల్వేలైన్ కొలిక్కి రావడంతో భూసేకరణ కోసం రూ.438 కోట్లు మంజూరయ్యాయి. ఉదండాపూర్ ముంపు బాధితులకు పరిహారం పెంపు, కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు ఎకరాకు రూ.20 లక్షల వరకు పరిహారం ఇవ్వడం మెరుగైన అంశాలుగా చెప్పవచ్చు.

పురోగతి లేని ఇరిగేషన్

ఇరిగేషన్ విషయానికి వస్తే కొడంగల్ ఎత్తిపోతల మినహా ఏ పథకం అనుకున్నంత పురోగతి సాధించలేదు. పాలమూరు- రంగారెడ్డి రిజర్వాయర్ పనులు నత్తనడకన సాగుతుండటం.. భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, తుమ్మిళ్ల పనుల సమీక్ష జరిగినా ముందుకు సాగడం లేదు. వీటికి గ్రీన్‌చానల్ నిధులు అని సీఎం ప్రకటించినప్పటికీ ఆ మేరకు విడుదల కావడం లేదు. మక్తల్‌లో ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేయడానికి కేబినెట్ తీర్మానం చేసింది. విద్యుత్ రంగానికి సంబంధించి కొత్తగా 133 కేవీ సబ్ స్టేషన్లు, 11 కేవీ సబ్ స్టేషన్లు అధికంగా మంజూరయ్యాయి. జూరాల ప్రాజెక్టు దిగువన దాదాపు రూ. 121 కోట్లతో బ్రిడ్జి, అలాగే రూ.100 కోట్ల పైచిలుకు నిధులతో కురుమూర్తి స్వామి కొండకు ఎలివేటెడ్ ఘాట్ రోడ్డు మంజూరైంది. ఆ పనులు నడుస్తున్నాయి.

సమగ్రాభివృద్ధికి అవసరమైన నిధులు సాధిస్తాం



కల్వకుర్తి నియోజకవర్గంలో ఇప్పటికే 1176 కోట్లు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి వివిధ పనులు కొనసాగుతున్నాయి. సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం, కల్వకుర్తిలో 150పడకల ఆసుపత్రిని పూర్తి చేయించి మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. మండల కేంద్రానికి ప్రతీ గ్రామం నుంచి రోడ్ల అనుసంధానంతో పాటు బీటీ రోడ్ల అభివృద్ధి, వీధి లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

నియోజకవర్గం అభివృద్ధికి సీఎం ప్రత్యేక చొరవ చూపిస్తుండ డంతో హ్యామ్‌లో రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం.

- కశిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే, కల్వకుర్తి

60 ఏళ్ల కల సాకారం



అరవైఏళ్ల కల చిట్టెం నర్సిరెడ్డి ఆశయమైన పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి పనులు ప్రారంభించి సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఈ ప్రాంత రైతాంగం రుణపడి ఉంటుంది. నియోజకవర్గంలో సాగునీరు, విద్య, వైద్యరంగం అభివృద్ధితో పాటు గిరిజనతండాలు, గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగు పరుస్తున్నాం.

- చిట్టెం పర్ణికారెడ్డి, ఎమ్మెల్యే, నారాయణపేట

రూ.5వేల కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తా



జడ్చర్ల నియోజకవర్గానికి రూ.5వేల కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తా. ప్రతీ గ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేయిస్తా. జడ్చర్ల నియోజకవరాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తా. అన్నింటికంటే అవినీతి లేని సమాజం కావాలని ఆకాంక్షిస్తా. మరో రెండు పర్యాయాలు జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే ముఖ్యమంత్రి అభ్యర్థిని అవుతా.

- జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, ఎమ్మెల్యే, జడ్చర్ల

రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నాం..



గద్వాల నియోజక వర్గంలో రైతుల సంక్షేమానికి నిత్యం కృషి చేస్తున్నాం. ఎమ్మెల్యేగా పదవి చేపట్టిన కాలం నుంచి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డా. జిల్లాలో విద్యాసంస్థల ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు మెడికకల్, నర్సింగ్ కళాశాల వచ్చేలా కృషి సల్పుతున్నా. ప్రజలు ఇబ్బందులు ప డకుండా ఉండేలా కొత్తపల్లి నుంచి జూరాల మీదుగా రూ. 121 కోట్లతో బ్రిడ్జి మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాం. జిల్లాలో వ్యవసాయ రంగంతో పాటు విద్యపై ఎక్కువగా దృష్టి సారించేలా చర్యలు తీసుకుంటాం.

- బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే, గద్వాల

రెండేళ్లలో రూ.2025 కోట్ల నిధులు



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలో వనపర్తి నియోజకవర్గానికి రూ.2025 కోట్లు మంజూరు అయ్యాయి. ఇందులో అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 1457 కోట్లు, సంక్షేమ పథకాలకు రూ.568 కోట్లు ఖర్చు చేశాం. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా నియోజకవర్గానికి నీరివ్వాలి. గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి.. సస్యశ్యామలం చేయాలి. పైపై మెరుపులు కాకుండా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై ఫోకస్ పెంచాం. ఇప్పటికే వనపర్తికి కేంద్రీయ విద్యాలయం వచ్చింది. హ్యామ్ కింద రోడ్ల అభివృద్ధి, టీయూఎఫ్ఐడీసీ, యూఐడీసీ ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కొత్త సబ్ స్టేషన్లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాం.

- తూడి మేఘారెడ్డి, ఎమ్మెల్యే, వనపర్తి

రాబోయే రోజుల్లో..



రాబోయే రోజుల్లో దేవరకద్ర నియోజకవర్గంలో పేద ప్రజలకు సంపూర్ణమైన సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తా. అదే విధంగా ప్రతీ పేదవాడికి ఉచిత వైద్యం, విద్య, సాగు, తాగు నీటిపై ప్రత్యేక దృష్టి సారిస్తాను. ఇప్పటికే నియోజకవర్గంలో అనేక సంక్షేప పథకాలు తీసుకువచ్చాను. ముఖ్యంగా రూ.1,75 కోట్ల వ్యయంతో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. రాబోయే కాలంలో కర్వెన రిజర్వాయర్ పూర్తి చేస్తాం. దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో సబ్‌వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉన్నది. చౌదర్‌పల్లి లిఫ్టు ఇరిగేషన్‌కు రూ.100 కోట్లతో నిర్మాణం చేయనున్నాం. దీని ద్వారా చక్రపూర్, లక్ష్మింపల్లి, వేముల గ్రామాలకు సాగు, తాగు నీరు పుష్కలంగా అందనున్నది.

- మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్యే, దేవరకద్ర

పారిశుధ్యంపై గాంధీ ఉన్నత పాఠశాల ఎంపిక

» అభినందించిన కలెక్టర్ బదావత్ సంతోష్



కలెక్టర్ బదావత్ సంతోష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బంగారు శోభారాణి

కొల్లాపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించడంలో చొరవ చూపిన జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బంగారు శోభారాణిని కలెక్టర్ బదావత్ సంతోష్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని స్వచ్ఛ్ ఏవం హరిత్ విద్యాలయ రేటింగ్ (ఎస్‌హెచ్‌వీఆర్) పాఠశాల పరిశుభ్రత పర్యావరణం సుస్థిర అంచనా వేసి, ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం రూపొందించారు. దీని కింద ఫైవ్‌స్టార్ రేటింగ్ నుంచి వన్‌స్టార్ రేటింగ్ వరకు పొందుపరుస్తారు. జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాలకు జిల్లాస్థాయిలో నాలుగో స్టార్ వచ్చినందుకు శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ బదావత్ సంతోష్ చేతుల మీదుగా పాఠశాల జీహెచ్‌ఎం శోభారాణి ప్రశంసా పత్రం అందుకున్నారు. ముస్ముందు రాష్ట్రస్థాయిలో పాఠశాల ఎంపిక కావాలని సూచించారు. జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మొదలగు 60 అంశాలను పరిగణలోకి తీసుకుని స్టార్ రేటింగ్ నిర్ణయించారు. పాఠశాలకు ప్రశంసాపత్రం రావడం ఎంతో ఆనందదాయకమని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ



అందుకున్న మెడల్స్‌తో జిల్లా క్రీడాకారులు, మాస్టర్లు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా విద్యార్థులు పతకాలు సాధించారు. శనివారం హైదరాబాదు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సెకండ్ తెలం గాణ స్టేట్ ఇంటర్ స్కూల్ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన నలుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ సాధించారు. కుంగ్ ఫూ సబ్ జూనియర్ విభాగంలో రితికసాగర్, ఉప్పల శ్రావ్య, వేము ల రుద్ర, అలిల్ గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే క్యొరుగి సబ్ జూనియర్ వి భాగంలో రితికసాగర్ సిల్వర్ మెడల్ సాధించారు. జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థా యి పోటీల్లో పతకాలు సాధించడం పట్ల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్య క్షుడు తెప్ప శ్రీను, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు శిరీ న్ హర్షం వ్యక్తం చేశారు.

ముగిసిన మల్దకల్ బ్రహ్మోత్సవాలు

» ఘనంగా శ్రీచక్రస్నానం

మల్దకల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) ఆదిశిలావాసుని బ్రహ్మోత్సవాలు శనివారం ధ్వజావరోహణ కార్యక్రమంతో ముగిశాయి. ఈ సందర్భంగా దేవాలయంలో ఉదయం పంచామృతాభిషేకం, 11 గంటలకు అవబృత స్నానం, పుష్పయాగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ ఆవరణలో ఉన్న దేవుని పుష్కరిణిలో శ్రీచక్ర స్నాన వేడుకను నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు అధికారికంగా ముగిశాయి. అనంతరం శ్రీ శేషదాసుల చత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ మూర్తులకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాలకు పండితులు ముగింపు పలికారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డి ఉన్నారు.

అధ్యాపకులు మేధోసంపత్తి హక్కులపై గుర్తింపు పొందాలి

» పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్

పాలమూరు యూనివర్సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అధ్యాపకులు మేధో సంపత్తి హక్కులపై అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందాలని పీయూ వీసీ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. శనివారం పీయూలోని ఫార్మసీ ఆడిటోరియంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఈఎఫ్ఎస్ అండ్ టీ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సౌజన్యంలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీయూలో పరిశోధన వాతావరణం నెలకొల్పాలని, పరిశోధన రంగంలో పెద్దపీట వేయాలని పేర్కొన్నారు. అనంతరం కీనోట్ స్పీకర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సంజీబ్ కేఆర్ పాల్ మాట్లాడారు. మన దేశంలో చాలా రకాల మేధో సంపతి హక్కులు అమల్లో ఉన్నాయని, కాపీరైట్స్, పేటెంట్స్, ట్రేడ్‌మార్క్‌లు, ట్రేడ్‌సీక్రెట్‌లు వంటివన్నీ ఈ విభాగంలో ఉంటాయని తెలిపారు. న్యాయ వ్యవస్థలో దీనికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని తెలిపారు. అనంతరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్నటువంటి శాస్త్ర సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైనటువంటి మార్పులు అందిపుచ్చుకోవాలని అన్నారు. కన్వీనర్, నోడల్ ఆఫీసర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్ సెల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ కుమారస్వామి, కో కన్వీనర్ డాక్టర్ రాజశేఖర్, అధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో నైపుణ్యాలు గుర్తించాలి

విద్యార్థులలో ఉన్నటువంటి నైపుణ్యాలు గుర్తించాలని పీయూ వీసీ జీఎన్ శ్రీనివాస్ అన్నారు.

శనివారం పీయూలోని సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో భూమి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సైన్స్ టెక్నాలజీ ఇంజనీ రింగ్ మ్యాథ్స్ (ఎస్‌టిఈఎమ్) స్కూల్ ట్రాన్సుర్మేషన్ కార్యక్రమం నిర్వహించారు.

పీయూ రిజిస్ట్రార్ పూస రమేష్‌బాబు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

» కబడ్డీలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటాలి

» మునిసిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్



జట్లతో మునిసిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్

మహబూబ్‌నగర్‌స్పోర్ట్స్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తి చాటాలని మహబూబ్‌నగర్ మునిసిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. కబడ్డీ జిల్లా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలుర కబడ్డీ టోర్నీని రెండు రోజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీకి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం వేదిక కావటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కబడ్డీ జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటి జట్టు విజేతగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో కబడ్డీ క్రీడకు పూర్వ వైభవం తెచ్చేందుకు కబడ్డీ సంఘం కృషి చేయడం అభినందనీయమన్నారు. కబడ్డీ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్, అసోసియేషన్ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రాములు, చెన్నవీరయ్య, ఉమామహేశ్వర్‌రెడ్డి, ముత్యం రాంచంద్రయ్య, నర్సిములు, బాల్‌రాజ్, పాపరాయుడు, శ్రీనివాస్, గణేష్, బాల్‌రాజ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా కబడ్డీ టోర్నీ

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి జూనియర్స్ బాలుర కబడ్డీ టోర్నీ హోరాహోరీగా కొనసాగుతుంది. శనివారం రెండో రోజు జరిగిన మ్యాచ్ అతిథ్య మహబూబ్‌నగర్ జట్టు నిర్మల్ జట్టుపై 75-16పాయింట్ల తేడాతో ఘన విజయం నమోదు చేసింది. గద్వాల జట్టు మెదక్‌పై 44-26, నాగర్‌కర్నూల్ జట్టు ఖమ్మంపై 52-41, నారాయణపేట జట్టు మంచిర్యాలపై 61-20, వనపర్తి జట్టు ఆసీఫాబాద్‌పై 67-17 పాయింట్ల తేడాతో గెలిచాయి. వికారాబాద్ జట్టు సిద్దిపేటపై 31-27, నిజామాబాద్ జట్టు భూపలపల్లిపై 63-25, సూర్యపేట జట్టు జగిత్యాలపై 58-25, హన్మకొండ జట్టు కొత్తగూడెంపై 49-30, సంగారెడ్డి జట్టు సిరిసిల్లాపై 43-20, హైదరాబాద్-1 జట్టు జనగాంపై 43-36, హైదరాబాద్-2 జట్టు సిద్దిపేటపై 68-35, మలుగు జట్టు భూపలపల్లిపై41-17, వికారాబాద్ జట్టు జగిత్యాలపై 48-11, ఆదిలాబాద్ జట్టు కామారెడ్డిపై 39-28, మేడ్చల్ జట్టు మహబూబాబాద్‌పై 52-17, కరీంనగర్ జట్టు రంగారెడ్డిపై 51-41, యాదద్రి భువనగిరి జట్టు పెద్దపల్లిపై 41-14, నల్గొండ జట్టు వరంగల్‌పై 68-13 పాయింట్ల తేడాతో గెలుపొందాయి.

పోలీసుల అత్యుత్సాహం

» గోల్డ్‌లోన్ డబ్బులను సీజ్ చేసిన పరిస్థితి

మహమ్మదాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మహమ్మదాబాద్ పోలీసులు మాత్రం అత్యుత్సాహం ప్రదర్శించారు. నంచర్ల ఎస్‌బీఐ బ్రాంచిలో గోల్డ్‌లోన్ తీసుకున్న రైతును ఇబ్బందులకు గురి చేసిన ఘటన చోటుచేసుకుంది. బాధితుడు కేహెచ్ వెంకట్‌రాములు నంచర్ల స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గోల్డ్ తాకట్టు పెట్టి రూ. రెండు లక్షల ముప్పై వేలు రుణం తీసుకున్నాడు. తన అకౌంట్‌లో లక్ష రూపాయలు ఉంచి రూ.లక్ష ముప్పైవేలు డ్రా చేసుకున్నాడు. వాటిని బ్యాంకులో కూర్చొని కౌంట్ చేస్తుండగానే బ్యాంకులోపలికి ఇద్దరు పోలీసులు వచ్చారు. వెంకట్‌రాములును బ్యాంకునుంచి బయటకు రమ్మని పిలిచారు. వారు పిలవగానే బయటకు వచ్చిన బాధితుడిని కొంతదూరం తీసుకువెళ్లి డబ్బులు ఎక్కడివి.. ఈ సమయంలో ఇంత డబ్బు ఎందుకు తీసుకున్నావు.. అంటూ బెదిరించారు. వారు స్పెషల్ స్క్వాడ్ బృందాలకు ఫోన్‌చేశారు. డబ్బులు తీసుకుని సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి ఇబ్బందులకు గురి చేశారు. దీంతో తను అప్పులు చెల్లించేందుకు బ్యాంకులో గోల్డ్‌లోన్ తీసుకుంటే పోలీసులు తీవ్ర ఇబ్బందులకు గురిచేశారంటూ గొల్లుమన్నాడు. విషయాన్ని గ్రామంలోని ఓ పెద్దమనిషి సాయంతో సాయంత్రం మహబూబ్‌నగర్ ఆర్డీవోను కలిసి సమస్యను విన్నవించారు. దీంతో ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లినట్లు తెలిసింది. దీంతో సీరియస్‌గా పరిగనించి సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆర్డీవో స్పందించి బాధి తుడికి డబ్బులు చెల్లించారు. ఎట్టకేలకు బాధితుడు డబ్బులు తీసుకున్నాడు. పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆదివారం ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

బస్సులో మూడు తులాల బంగారు

ఆభరణాల లభ్యం

» ప్రయాణికురాలికి అప్పగింత



ప్రయాణికురాలికి బంగారు ఆభరణాలు, నగదును అందజేస్తున్న డిపో మేనేజర్ ఉమా శంకర్, కండక్టర్ పద్మ

కొల్లాపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బస్సులో మరిచిన మూడు తులాల బంగారు, 800 రూపాయ ల నగదును ప్రయాణికురాలికి అందజేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి కొల్లాపూర్ డిపోకు చెందిన బస్సులో మహిళా ప్రయాణికురాలు మరిచిపోయిన పర్సును ఆ ఆమెకు డిపో మేనేజర్ ఉమా శంకర్ అందజేశారు. అద్దె ప్రాతిపదికన నడుస్తున్న బస్సు పెబ్బేరులో సాయంత్రం 6 గంటలకు బయలుదేరి కొల్లాపూర్‌కు వస్తున్నది. పెబ్బేరు బస్టాండ్‌లో కొల్లాపూర్‌కు రావడానికి కొల్లాపూర్ పట్టణానికి చెందిన నిర్మలమ్మ అనే ప్రయాణికురాలు ఎక్కింది. తాను దిగాల్సిన ప్రదేశం పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాల్ రావడంతో బస్సు దిగి వెళ్లిపోయింది. బస్సు డిపోకు వెళ్తున్న సందర్భంలో బస్సులో ఉన్న కండక్టర్ పద్మ బస్సులో పడి ఉన్న పర్సును గమనించి చూడగా అందులో 800 రూపాయల నగదుతో పాటు మూడు తులాల బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించారు. ఆ పర్సును అందజేయాలని డిపోలోకి వెళ్తున్న సందర్భంలో అంతలోనే మహిళ డిపో వద్దకు వచ్చి తన పర్సు బస్సులోనే మరిచిపోయానని తెలియజేసింది. దీంతో పర్సులో ఉన్న వివరాలను ఆమె ద్వారా తెలుసుకుని డిపో భద్రత సిబ్బంది సమక్షంలో డిపో మేనేజర్ ఉమా శంకర్ బాధితురాలికి తన పర్సును అందజేశారు. డిపో మేనేజర్ ఉమా శంకర్, అధికారులకు, కండక్టర్ పద్మకు డ్రైవర్ సాదిక్ బి/523కు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు. ట్రాఫిక్ సూపరింటెండెంట్ రత్నమ్మ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు (టీఐ3) వెంకటేశ్వర్లు, పీసీ గౌడ్ డిపో భద్రతాధికారి పాల్గొన్నారు.

పాఠశాలకు కొత్త భవనం

నిర్మించాలని వినతి



చారకొండ వెంకటేష్‌కు వినతి పత్రం అందజేస్తున్న రామచంద్రాపురం గ్రామస్థులు

చారకొండ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) ప్రాథమిక పాఠశాల నూతన భవనం నిర్మించాలని శనివారం చారకొండ మండల కేంద్రంలో రాష్ట్ర విద్య కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్‌ను రామచంద్రాపురం గ్రామస్థులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల భవణం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని అన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పాఠశాల భవనం ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. శిథిలావస్థకు చేరిన పాఠశాలను సందర్శించాలని చారకొండ వెంకటేష్‌ను కోరడంతో సానుకూలంగా స్పందించి త్వరలోనే పాఠశాలను సందర్శించి పాఠశాల నూతన భవన నిర్మానానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పోతుగంటి మహేందర్, శ్రీకాంత్, రాజేష్, సురేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



విలేజ్ గ్రూపులలో డైలాగ్ వార్

మహబూబ్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్ ఎన్నికలు యవత మధ్య విభేదాలను తీసుకువస్తున్నాయి. విలేజ్ గ్రూప్‌లలో డైలాగ్ వార్ నడుస్తోంది. ఎన్నికల్లో పోటీ చేసేవాళ్లు వాళ్లపని వాళ్లు చేసుకుంటుండగా, పోటీ చేయని వాళ్లు.. వాళ్ల తరపున వాట్సాప్ గ్రూప్‌లలో మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఒకరి పార్టీపై మరొకరు విమర్శలు చేస్తున్నారు. మీ పార్టీ ఇలా... మీ నాయకుడు ఇలా... అంటూ చర్చ చేస్తూ ఒకరిపై మరొకరు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్నారు. చివరకు అదికాస్త వ్యక్తిగత గొడవలకు దారితీస్తోంది. వీళ్లు చేసే డైలాగ్ వార్‌కు పోటీలో ఉన్న అభ్యర్థులు బాధ్యత వహించాల్సి వస్తోంది. ఎన్నికలు వస్తాయి.. పోతాయి.. గెలిచిన, ఓడిన అభ్యర్థులు భవిష్యత్తులో కలిసిపోతారు.. ఎన్నికల్లో ఎవరు ఎవరికి మద్దతిచ్చినా రేపు ఓడిన అభ్యర్థికి మద్దతిచ్చిన వాళ్లు కూడా గెలిచిన అభ్యర్థి వద్దకు వెళ్లగలిగే వాతావరణం ఉన్నపుడే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయన్న విషయాన్ని గుర్తించుకోవాలి.

నామినేషన్ నిల్

జడ్చర్ల మండలంలో ఒక సర్పంచ్, 7 వార్డుల పరిస్థితి

జడ్చర్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జడ్చర్ల మండలంలో ఒక సర్పంచ్ స్థానానికి, 7 వార్డులకు నామినేషన్‌లు దాఖలు కాలేదు. శంకరాయపల్లితండా గ్రామపంచాయతీలో ఎస్టీలు లేని కారణంగా సర్పంచ్‌తో పాటు నాలుగు వార్డులకు నామినేషన్‌లు వేయలేని పరిస్థితి నెలకొని ఉండగా, మరో రెండు వార్డుల ఎన్నికల బరిలో నిలిచే అవకాశం ఉంది.అలాగే మండలంలోని చిట్టబోయిన్‌పల్లి గ్రామపంచాయతీలో ఎస్సీలు లేని కారణంగా ఒక వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదు. కేవలం 64 మంది ఓటర్లు కలిగి ఉండి, ఎస్టీలు లేని గ్రామపంచాయతీకి ఎస్టీ మహిళ రిజర్వేషన్ వచ్చిన శంకరాయపల్లితండా గ్రామపంచాయతీలో స ర్పంచ్‌తో పాటు 6 వార్డులకు నామినేషన్‌లు దాఖలు కాలేదు. శంకరాయపల్లితండా గ్రామపంచాయతీలో శంకరాయపల్లితండా, శంక రాయపల్లి గ్రామాలున్నాయి. ఈ పంచాయతీకి సర్పంచ్‌తో పాటు 8 వార్డు లున్నాయి. సర్పంచ్ స్థానంతో పాటు మొదటి నాలుగు వార్డులు ఎస్టీలకు రిజర్వేషన్‌లో కేటాయించారు. మిగిలిన నాలుగు జనరల్ కోటాలో రిజర్వేషన్‌లు వచ్చాయి. ఎస్టీలు లేని కారణంగా సర్పంచ్‌తో పాటు మొదటి నాలుగు వార్డులకు నామినేషన్‌లు దాఖలు కాలేదు. మిగిలిన నాలుగు వార్డులలో నామినేషన్‌లు దాఖలు చేసే అవకాశం ఉన్నా, కేవలం రెండు వార్డులలో మాత్రమే ఒక్కో నామినేషన్ దాఖలు అయ్యాయి.

శంకరాయపల్లితండాలోని 1వ, 2వ, 3వ, 4వ, 6వ, 8వ వార్డులకు నామినేషన్‌లు దాఖలు కాలేదు. అలాగే చిట్టబోయిన్‌పల్లి గ్రామపంచాయతీలో 8 వార్డులున్నాయి. వీటిలో రెండు ఎస్టీలకు, రెండు ఎస్సీలకు, నాలుగు జనరల్ స్థానాలకు రిజర్వేషన్‌లు వచ్చాయి. రెం డు వార్డులలో ఎస్సీలు లేని కారణంగా గ్రామపంచాయతీలోని 3వ వార్డుకు నామినేషన్ దాఖలు కాలేదు. మరో వార్డుకు ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు అయ్యింది.

సర్పంచు, ఉపసర్పంచులు ఒకే ఇంటివారే..

అయిజ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) సర్పంచు పదవులకు వేలం ద్వారా నిర్వహిస్తే చర్యలు తప్పవంటూ ఈసీ సీరియస్ అవుతున్నా... జిల్లాలో చాలా గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అవుతున్నాయి. అయిజ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన శకుంతలమ్మ భర్త చిన్న భీముడు భార్యాభర్తలు సర్పంచు ఉపసర్పంచులు. అదేవిధంగా కుర్వపల్లి గ్రామానికి చెందిన మంజులమ్మ సర్పంచు కాగా, భర్త బజారి ఉప సర్పంచు, కిష్టాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి జయమ్మ సర్పంచు కాగా మరిది రవి కుమార్ ఉపసర్పంచు, అదేవిధంగా వడ్డేపల్లి మండలం జక్కిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా వెంకటేష్, భార్య ఉపసర్పంచుగా ఎంపిక అయ్యారు. అయితే పై నాలుగు గ్రామాలు వేలం ద్వారా ఏకగ్రీవం అయ్యాయా...? గ్రామస్థులు స్వచ్ఛందంగా ఏకగ్రీవం చేశారా...? అనేది తేలాల్సి ఉంది.

చంద్రమ్మ కుటుంబమా.. మజాకా

తెలుగుపల్లి గ్రామంలో వారే ప్రజాప్రతినిధులు



తెలుగుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం


- పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి వీరిదే అధికారం
- ఆ కుటుంబాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు రాజకీయుల పోటీ


చంద్రమ్మ

అచ్చంపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆ కుటుంబ సభ్యులే ఆ పంచాయతీ ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతూ వస్తున్నారు. అవునా ఇది నిజమా అంటే నిజమే అని చెప్పాలి. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం తెలుగుపల్లి గ్రామ పంచాయతీకి శాశ్వత ప్రజా ప్రతినిధులుగా గ్రామానికి చెందిన చంద్రమ్మ కుటుంబానిదే.. అమ్రాబాద్ గ్రామ పంచాయతీ నుంచి 2001లో తెలుగుపల్లి పంచాయతీగా ఏర్పడింది. గ్రామ పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఈ ఇంటివారే సర్పంచ్‌లు, సగానికి పైగా వార్డు మెంబర్లుగా ఎన్నికవుతూ వస్తున్నారు. 743 మంది జనాభా కలిగిన తెలుగుపల్లి గ్రామంలో 8 వార్డులకు గాను 582 మంది ఓటర్లు ఉన్నారు. ఏజెన్సీ గ్రామం కావడంతో ఇక్కడ పోటీ చేసేందుకు ఎస్టీలే అర్హులు. ఈ నేపథ్యంలో ఎరుకల సామాజిక వర్గానికి చెందిన లింగయ్య కుటుంబం ఒక్కటి మాత్రమే గ్రామంలో ఉండటంతో వీరే పోటీ చేయాల్సి వస్తుంది. లింగయ్యకు నలుగురు కొడుకులు కాగా, ఆయన మరణానంతరం భార్య చంద్రమ్మ పెద్ద కొడుకు నర్సింహ, రెండవ కుమారుడు బాలయ్య, మూడవ కొడుకు సత్యనారాయణ, నాల్గవ కుమారుడు వెంకటయ్యలు ఉన్నారు. ఈ క్రమంలో అన్నదమ్ములను మా పార్టీనుంచి అంటే మా పార్టీ నుంచి పోటీ చేయాలని రాజకీయ నాయకులు పోటీ పడి తమ వైపునకు తిప్పుకొనేందుకు యత్నిస్తున్నారు. దీంతో ఎటుపోయి ఆ కుటుంబమే అధికారం చేబడుతున్నది. కానీ రాజకీయ నాయకుల ఆరంగేట్రంతో అన్నదమ్ముల మధ్య చిచ్చు పెట్టినట్లు అవుతున్నది.

లింగయ్య కుటుంబ సభ్యుల సర్పంచ్‌లు వీరే..

2003 నుంచి 2008 వరకు సర్పంచ్‌గా పల్వాయి బాలయ్య ఉన్నారు. 2011 నుంచి 2015 లింగయ్య రెండవ కుమారుడు సత్యనారాయణ, 2015 నుంచి 2019 వరకు లింగయ్య భార్య చంద్రమ్మ, 2019నుంచి 2023 వరకు కోడలు వెన్నెల సర్పంచ్‌గా కొనసాగారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో వారి మనవడు కళ్యాణ్ బరిలో ఉన్నారు. మొదటిసారి ఆ గ్రామంలో పోటీ ఉండటంతో బరిలో మరో వ్యక్తి శ్రీదేవి నామినేషన్ వేయడంతో గ్రామంలో మొదటిసారి మరో కుటుంబం పోటీ పడు తుండటం గమనార్హం.



ఎన్నికళలో..


ఓటరు కాళ్లు మొక్కుతున్న అభ్యర్థి

అమ్మా.. నన్ను దీవించు!

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం మొదలైంది. అభ్యర్థులు తమ కళా ప్రదర్శనలతో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. అమ్మా.. నన్ను దీవించండి.. ఓటు వేసి గెలిపించండి అం టూ శనివారం కాంగ్రెస్ మద్దతుతో పోటీలో ఉన్న నారా యణపేట జిల్లా మరికల్ గ్రామ పంచాయతీ 8వ వార్డు అభ్యర్థి రాజు వేడుకున్నారు. వీధిలో మక్తల్ రాజమణి కన బడగా తన కాళ్లను పట్టుకొని నాకు ఓటు వేసి గెలిపిం చాలని కోరారు.

- మరికల్, ఆంధ్రజ్యోతి

ఏకగ్రీవాల జోరు

- రెండో విడతలో 41 పంచాయతీలు
- మహబూబ్‌నగర్ జిల్లాలో 9 గ్రామాలు..


ఏకగ్రీవమైన వెంకటాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు

మహబూబ్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో రెండవ విడత ఏకగ్రీవాల జోరు కొనసాగింది. శనివారం మొత్తంగా 41 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా, అత్యధికంగా కాంగ్రెస్ మద్దతుదారులే ఉండటం గమనార్హం. మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి రెండో విడతలో 9 గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. శనివారం నామినేషన్‌ల ఉపసంహరణ అనంతరం 9 గ్రామాల్లో సింగిల్ నామినేషన్‌లే ఉండటంతో వారు ఏకగ్రీవమయ్యారు. సర్పంచ్‌లుగా ఎన్నికైన తొమ్మిది మందిలో ఎనిమిది మహిళలే ఉన్నారు. కౌకుంట్ల మండలంలోని పేరూరు గ్రామపంచాయతీ సర్పంచ్‌గా శృతి, వెంకంపల్లి సర్పంచ్‌గా ఆల సంప్రీతి, దేవరకద్ర మండలం బస్వాపూర్ పంచాయతీ సర్పంచ్‌గా మందడి నవనీత, నార్లోనికుంట సర్పంచ్‌గా గౌని లక్ష్మీదేవమ్మ, హన్వాడ మండలం దాచక్‌పల్లి సర్పంచ్‌గా వడ్డె శ్రీలత, కోయిలకొండ మండలం నక్కవానికుంటతండా సర్పంచ్‌గా అనసూయమ్మ, హనుమాన్‌గడ్డతండా సర్పంచ్‌గా మాణిక్యమ్మ, పలుగుతండా సర్పంచ్‌గా ముడావత్ సునీత, సంగోనిపల్లి సర్పంచ్‌గా మేఘనాథ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో వెంకంపల్లి బీఆర్ఎస్ ఖాతాలో పడగా మిగతా సర్పంచ్‌లన్నీ దాదాపు కాంగ్రెస్ మద్దతుతోనే గెలుచుకున్నాయి.

గద్వాలలో 18 పంచాయతీలు...

గద్వాల, (ఆంధ్రజ్యోతి) జోగుళాంబ గద్వాల జిల్లాలో ఏకగ్రీవ పంచాయతీల జోరు సాగుతున్నది. మొదటి విడతలో 15 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా రెండవ విడుతలో మల్దకల్, అయిజ, వడ్డేపల్లి, రాజోలి మండలాల్లోని 18 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మల్దకల్ మండలంలో పెద్ద గ్రామ పంచాయతీ అయిన బిజ్వారం ఏకగ్రీవం అయ్యింది. శైలజారెడ్డిని సర్పంచుగా ఏకగ్రీవం చేశారు. సద్దలోనిపల్లిలో సర్పంచుగా బెల్లం నర్సింహులు, ఉపసర్పంచుగా కె నర్సింహులు ఏకగ్రీవమయ్యారు. మంగంపేట గ్రామ పంచాయతీలో సర్పంచుగా బి వెంకటేష్, ఉపసర్పంచుగా రామన్నలు ఏకగ్రీవం అయ్యారు. నీలిపల్లిలో శ్రీదేవి, చర్లగార్లపాడులో రాముడు ఏకగ్రీవ సర్పంచుగా ఎన్నికయ్యారు. రాజోలి మండలంలో పడమటి గార్లపాడులో శారదమ్మ ఏకగ్రీవ సర్పంచుగా ఎన్నికయ్యారు. అయిజ మండలంలో తొత్తినోనిదొడ్డిలో ఎద్దుల రాముడు, కుర్వపల్లిలో మంజులమ్మ, వెంకటాపూర్‌లో శకుంతలమ్మ, రాజాపూర్‌లో పెద్ద రాముడు, జడిదొడ్డిలో మాణిక్యమ్మ, గుడిదొడ్డిలో వరలక్ష్మి, కిష్టాపూర్‌లో కుమ్మరి జయమ్మలు ఏకగ్రీవ సర్పంచులుగా ఎన్నికయ్యారు. వడ్డేపల్లి మండలంలో ఐదు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. జక్కిరెడ్డిపల్లి సర్పంచుగా ఉప్పరి వెంకటేష్, ఉపసర్పంచుగా కృష్ణవేణి, తనగల గ్రామ సర్పంచుగా కుర్వ వెకంటేష్, కొంకల గ్రామ సర్పంచుగా వడ్డే జ్యోతి, ఉప సర్పంచుగా సంజీవ్, జూలకల్లు గ్రామ సర్పంచుగా ఉప్పల రాజు, ఉప సర్పంచుగా సోమశేఖర్, వెంకట్రామ నగర్ సర్పంచుగా శ్రీనివాస్ గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే అధికారికంగా అధికారులు ప్రకటించలేదు.

ఊటకుంట తండా..

● నారాయణపేటరూరల్, (ఆంధ్రజ్యోతి): నారాయణపేట మండలంలోని ఊటకుంట తండా పంచాయతీ ఏకగ్రీవమైంది. వెంకట్‌నాయక్‌తో పాటు పంచాయతీ పరిధిలోని 8 వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. సర్పంచ్ స్థానానికి వెంకట్ నాయక్‌తో పాటు అతడి భార్య మాజీ సర్పంచ్ సీతమ్మ, మరో నలుగురు నామినేషన్లు దాఖలు చేయగా అందులో ఐదుగురు శనివారం ఉపసంహరించుకున్నారు.

వనపర్తి జిల్లాలో ఆరు గ్రామాలు...

వనపర్తి, (ఆంధ్రజ్యోతి): రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో 87 గ్రామ పంచాయతీలలో ఆరు గ్రామాలు ఏకగ్రీ వమయ్యాయి. అమరచింత మండలంలో చింతారెడ్డిపల్లి, నాగల్‌కడుమూర్, ఆత్మకూరు మండలంలోని గుంటుపల్లి, మేడప ల్లి, ఆరేపల్లి, వనపర్తి మండలంలోని అంకూరు గ్రామాలు ఏక గ్రీవమయ్యాయి.

ధన్వాడ మండలంలో మూడు..

మరికల్, (ఆంధ్రజ్యోతి): రెండవ విడతలో ధన్వాడ మండలంలో బుడ్డమారి తండా సర్పంచ్‌గా అనీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మందిపల్లి తండా గ్రామ సర్పంచ్‌గా నీల్యానాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దుడుగు తండా సర్పంచ్‌గా రాజునాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 17 గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగ నున్నాయి.

దామరగిద్దలో నలుగురు..

దామరగిద్ద, (ఆంధ్రజ్యోతి) : రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలో మొత్తం 30 గ్రామ పంచాయతీలకు గాను నాలుగు గ్రామ పంచాయతీలు ఏకగ్రీమయ్యాయి. ఇందులో ముగ్గురు కాంగ్రెస్ సర్పంచులు దామ రగిద్ద తండా శరణ్‌నాయక్, పీడెంపల్లి గ్రామంలో ఎల్.రాము లు, ఆశన్‌పల్లి గ్రామంలో టి.వెంకటయ్య ఏకగ్రీమయ్యారు. బీ ఆర్ఎస్ పార్టీ నుంచి బాపన్‌పల్లి సర్పంచిగా గవినోళ్ల శ్రీనివాస్ ఏక గ్రీవమయ్యారు.

క్రైం కార్నర్

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య


లాలయ్య (ఫైల్)

తాడూరు, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మనస్తాపానికి లోనై వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం గోవిందాయపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన లాలయ్య(55) కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో మానసిక ఆందోళనకు గురై పొలంలోని చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన గ్రామస్థులు శనివారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవాబ్‌పేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని యన్ననగండ్ల నవాబ్‌పేట గ్రామాల మధ్య చోటు చేసుకుంది. ఎస్ఐ విక్రం కథనం ప్రకారం.. మండలంలోని యన్ననగండ్ల గ్రామానికి చెందిన చెంద్రయ్య వృత్తిరీత్యా పెయింటర్‌గా పని చేస్తున్నాడు. దినసరి పనిలో భాగంగా నవాబ్‌పేటకు వెళ్లి సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి తన టీవీఎస్ ఎక్స్‌ఎల్‌పై తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం డ్రైవర్ అజాగ్రత్త వల్ల చంద్రయ్యను ఢీకొట్టడంతో ఎగిరి అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు బంధువులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కొడుకు నర్సింహులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేలిన ఫ్రిడ్జి సిలిండర్

- ఇద్దరు మహిళలు, ఓ చిన్నారికి తీవ్ర గాయాలు
- కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు


తీవ్రంగా గాయపడిన మహిళలు

ధరూరు, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని ఓ ఇంటిలో శనివారం సాయంత్రం ఫ్రిడ్జి సిలిండర్ అకస్మాత్తుగా పేలడంతో ఇద్దరు మహిళలతో పాటు ఒక చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. ధరూరు లోని ప్రధాన రహదారిలో ఉన్న ఓ ఇంట్లో అశ్విని, సునీతలు నివాసం ఉంటున్నారు. కాగా, వారు ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లి పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చారు. తులుపులు తెరిచేలోపే ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చి ఫ్రిడ్జి సిలిండర్ పేలడంతో వారి ఇద్దరుతో పాటు ఒక చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అప్రమత్తమై అక్కడికి వెళ్లి చూసేసరికి తీవ్రగాయాలతో కిందపడి ఉన్నారు. వెంటనే 108 అంబులెన్స్‌లో ఆ ముగ్గురిని గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో అటు నుంచి కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయంపై ధరూర్ ఎస్ఐ కొండా శ్రీహరిని వివరణ కోరగా ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. అంతకుముందు గద్వాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత పరామర్శించారు.

ఆపద మొక్కులవాడా..

- గోవింద నామస్మరణతో మారుమోగుతున్న మల్దకల్ పరిసరాలు
- కిక్కిరిసిన భక్తులతో ఆలయం క్యూలైన్లు
- వందలాది వాహనాలతో ట్రాఫిక్ జాం


దర్శనం కోసం ఆలయంలో బారులు తీరిన భక్తులు

మల్దకల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గోవింద నామస్మరణతో మల్దకల్ మండల పరిసరాలు మారుమోగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో కీలకమైన రథోత్సవ కార్యక్రమం ముగియడంతో భక్తుల రద్దీ పెరిగింది. వేల సంఖ్యలో మల్దకల్‌లోని దేవాలయాన్ని చేరుకుంటున్న భక్తులు దాసంగాన్ని(కొత్తకుండలో బియ్యం, బెల్లంతో వండిన వంటకం) తయారుచేసి భక్తి శ్రద్ధలతో స్వామివారికి సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకుంటున్నారు. రథోత్సవం ముగిసిన రెండవ రోజూ రహదారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. వేలాది సంఖ్యలో దైవదర్శనానికి భక్తులు తరలి వస్తుండటంతో దేవాలయంలోని క్యూలైన్‌లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. దైవదర్శనానికి గంటల తరబడి భక్తులు వేచి ఉంటూ దర్శనం చేసుకుంటూ మొక్కుబడులు చెల్లిస్తున్నారు.

స్వామివారిని దర్శించుకున్న న్యాయాధికారి

బ్రహ్మోత్సవాల్లో శనివారం గద్వాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి నేరేళ్ల పూజిత పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయాధికారికి ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆమెను అధికారులు శేషవస్త్రంతో ఘనంగా సన్మానించారు.

వెండిని బహూకరించిన భక్తులు...

బ్రహ్మోత్సవాల్లో దైవదర్శనానికి వచ్చిన తాటికుంట గ్రామానికి చెందిన పారిజాతమ్మ, వెంకటేశ్ దంపతులు 250 గ్రాముల వెండిని దేవాలయంలో ఉత్సవమూర్తులకు వెండి తొడుగులకు గాను వితరణ చేశారు. పట్వారి అరవిందరావు, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నారాయణపేటరూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట మండలంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బొమ్మన్‌పాడ్ గ్రామంలో శనివారం సాయంత్రం అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని రూరల్ పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారం ప్రకారం గ్రామంలోని బుడ్డనోళ్ల చిన్న బుడ్డప్ప ఇంట్లో అదే గ్రామానికి చెందిన బాలప్ప అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు సమాచారం అందుకున్న పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. పంచనామా అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సి.రాముడు తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచినా, రవాణా చేసినా అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


పట్టుబడిన అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం

పట్టుబడుతున్న నగదు


మదనాపురంలో నగదును పట్టుకున్న పోలీసులు

వెల్దండ/మదనాపురం/శ్రీరంగాపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల వేళ.. రూ.50 వేల నగదు కంటే ఎక్కువ తీసుకెళ్లే వారి నుంచి పోలీసులు నిఘా పెట్టారు. అందులో భాగంగా శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నగదును పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని కొట్ర చౌరస్తావద్ద శనివారం పోలీసులు, ఎస్ఎస్‌టీ సభ్యులు చేపట్టిన తనిఖీలలో ఓ వ్యక్తి వద్ద లక్ష రూపాయలు పట్టుబడినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. బల్మూరు మండలం కొండనాగులకు చెందిన మహ్మద్ జహీర్ కారులో హైదరాబాద్‌కు వెళుతుండగా ఎస్ఐ, ఎస్ఎస్‌టీ సిబ్బంది కారును ఆపి తనిఖీ చేశారు. ఈ క్రమంలో కారులో పంచాయతీ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా లక్ష రూపాయలు కలిగి ఉండడం, అట్టి నగదుకు సరైన పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. నగదును జిల్లా ఎక్స్పెండేచర్ మానిటరింగ్ సెల్‌కు పంపినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

● వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో ఓ వ్యక్తి వద్ద ఉన్న రూ.70వేల నగదును పోలీసులు పట్టుకున్నారు. శనివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా బొలెరో వాహనంలో ఓ వ్యక్తి వద్ద సరైన పత్రాలు లేని రూ. 70వేల నగదును సీజ్ చేసి జిల్లా ఎన్నికల నోడల్ అధికారికి అప్పగించినట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపా రు.

● వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ క్రాస్ రోడ్డు దగ్గర రోజు వారి తనిఖీలో భాగంగా పెబ్బేరు, కొల్లాపూర్ ప్రధాన రహదారిలో సరైన ఆధారాలు లేకుండా రూ. 50వేలు కంటే ఎక్కువ తీసుకుపోతున్న ఇద్దరు వ్యక్తుల దగ్గర నగదు పట్టుకున్నా రు. పెంట్లవెల్లి మండలం చింతలపల్లి గ్రామా నికి చెందిన శేఖర్ అనే వ్యక్తి దగ్గర రూ.66 వేలు, కోడేరు మండలం నర్సాయిపల్లి నుంచి లక్ష రూపాయలు పట్టు పడ్డాయని శ్రీరంగాపూర్ ఎస్ఐ హిమబిందు తెలిపారు.

చీటింగ్ కేసు నమోదు

ఊర్కొండ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కోర్టు ఉత్తర్వుల మేరకు చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణదేవ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని జగబోయిన్‌పల్లి గ్రామ శివారులోని గణేష్ ఆగ్రో ఇండస్ట్రీస్ నుంచి 280 బేల్స్ (475.25 క్వింటాళ్లు) కాటన్ సుమారు 88 లక్షల విలువ గలది అంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులోని మహాలక్ష్మి ఎంటర్‌ప్రైజస్‌కు 2023వ సంవత్సరంలో విక్రయించారు. అందులో 24 లక్షలు ఇవ్వగా మిగతా డబ్బులు ఇవ్వకపోవడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతుండటంతో గణేష్ ఆగ్రో ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఆమనగల్లుకు చెందిన సామల రవి కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు గుంటూరుకు చెందిన మహాలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ యజమాని కల్లం నాగిరెడ్డితోపాటు కుటుంబీకులపై ఛీటింగ్‌క్రిమినల్ కేసుచేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



న్యూస్ బాక్స్..

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

జడ్చర్ల/రాజాపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నసరుల్లాబాద్, గంగాపురం గ్రామంలో, రాజాపూర్ మండల కేంద్రంలో శనివారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల సీఐ కమలాకర్, రూరల్ సీఐ నాగార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. రాజాపూర్ మండలం చొక్కంపేటలో ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సర్పంచ్ బరిలో 59 మంది అభ్యర్థులు

చిన్నచింతకుంట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు గానూ సర్పంచ్ అభ్యర్థుల బరిలో 59 మంది నిలువగా, 436 మంది వార్డు సభ్యులకు బరిలో నిలిచారు. మొత్తం 96 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా 37 మంది ఉపసంహరించుకున్నారు. అదే విధంగా వార్డు సభ్యులకు 484 మంది నామినేషన్లు దాఖలు కాగా, 48 మంది ఉపసంహరించుకున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని సీతారాంపేటలో ఐదు, గూడూరులో ఒకటి, పర్థిపూర్‌లో ఇద్దరు, ఉంద్యాలలో ఇద్దరు, దమగ్నాపూర్‌లో ఇద్దరు, బండ్రపల్లిలో ఒకరు మొత్తం 13 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం అయ్యాయి.

● జడ్చర్ల : మండలంలోని 45 గ్రామ పంచాయతీలో సర్పంచ్ స్థానానికి 204 మంది, 376 వార్డులకు 889 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. శనివారం రాత్రి వరకు కొనసాగిన స్క్రూటినీ అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థుల సంఖ్యను అధికారులు వెల్లడించారు. 45 గ్రామపంచాయతీల్లో దేవుని గుట్టతండా ఏకగ్రీవం కానుంది. శంకరాయపల్లి తండా సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు కాలేదు. 376 వార్డుల్లో 52 వార్డులకు సింగిల్ నామినేషన్‌లు దాఖలు కావడంతో ఏకగ్రీవం కానున్నారు. మండలంలోని పోలేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి 12 మంది బరిలో నిలవగా, గంగాపురం, లింగంపేట సర్పంచ్ స్థానాలకు 8 మంది బరిలో ఉన్నారు. బూర్గుపల్లి, గొల్లపల్లి సర్పంచ్ స్థానానికి 7 మంది బరిలో ఉన్నారు. చెర్లపల్లి, ఖానాపూర్, కిష్టారం, కొండేడు, కొత్తతండా, మల్లెబోయిన్‌పల్లి, మరిచెట్టుతండా, వల్లూరు సర్పంచ్ స్థానాలకు ఆరుగురు బరిలో నిలిచారు.

పండుగ సాయన్న వర్ధంతిని ఘనంగా నిర్వహిద్దాం

పాలమూరు, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఆనాడు భూస్వాములను ప్రశ్నించిన పండుగ సాయన్నను స్మరించటం పాలమూరు ప్రజల బాధ్యత అని బీసీ జేఏసీ ఛైర్మన్ బెక్కెం జనార్దన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మెట్టుకాడి ప్రభాకర్, బ్రహ్మయ్యతో కలిసి మాట్లాడారు. పండుగ సాయన్న సాయన్న వర్ధంతిని నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఆనాడు పెత్తందార్లు, భూస్వాములను ఎదిరించి ప్రశ్నించి పేదలకు అండగా ఉన్నాడని తెలిపారు. నిజాం నిరంకుశత్వానికి ఎదిరించి పేదల పక్షాన పోరాటం చేసిన మహనీయుడన్నారు. విద్యాసాగర్, నరహరిచారి, విట్టలయ్యగౌడ్ పాల్గొన్నారు.

బీజేపీకి గుణపాఠం చెప్పాలి

పాలమూరు, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ గుణపాఠం చెప్పటంతోనే బీసీ రిజర్వేషన్లు అమలవుతాయని ప్రజాసంఘాలు, వామపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎఫ్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాయిఈశ్వరాచారి సంతాప సభలో ఎస్.యం ఖలీల్, నల్లవెల్లి కురుమూర్తి, ఎండీ హనీఫ్, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి బీసీ బిల్లు ఆమోదించకపోవటం సిగ్గుచేటన్నారు. బిస్‌నాసర్, ప్రకాష్‌చారి, లక్ష్మణ్, రాజు, మహేష్, హసన్, భరత్, గట్టన్న, రహీం, అజీజ్, బాబర్‌షేక్, ముక్తార్‌అహ్మద్ పాల్గొన్నారు. అంతకుముందు గడియారం చౌరస్తాలో ఈశ్వరాచారి చిత్రపటానికి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రమేష్‌చారి నివాళి అర్పించారు. రేణుకచారి, రాజుచారి, నరసింహయ్య, సుధాకర్, స్వర్ణకారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మహబూబ్‌నగర్ న్యూటౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో (ఫ్రాడ్ కష్ల్ స్టాప్) అనే శీర్షికతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టూటౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇజాజుద్దీన్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఓటీపీ మోసాలు, బ్యాంక్ కాల్ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ షాపింగ్ స్కామ్‌లు, సోషల్ మీడియా హ్యాకింగ్, లింక్‌లు క్లిక్ చేస్తే మోసాల బారిన పడ్తామని వివరించారు. ఎవ్వైనా మోసానికి గురైయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా, సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : వివేకానంద విద్యానికేతన్ విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజమూన నగరంలోని మునిసిపల్ కార్యాలయం, వీరన్నపేట, అశోక్‌టాకీస్ చౌరస్తా, పాన్ చౌరస్తా, శ్రీనివాసకాలనీ, బీకేరెడ్డి కాలనీ, భగీరథకాలనీ, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో మునిసిపల్ కార్మికులకు టోపీలు, మఫ్లర్లు అందజేశారు.



జడ్చర్లలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



మహబూబ్‌నగర్‌లో నివాళి అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

▸ మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి

▸ అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించిన రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు

జడ్చర్ల/దేవరకద్ర/భూత్పూర్/చిన్నచింతకుంట/మిడ్జిల్/హన్వాడ/మహబూబ్‌నగర్ రూరల్/మూసాపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా జడ్చర్ల మునిసిపాలిటీ కావేరమ్మపేటలో అంబేడ్కర్ విగ్రహానికి, సిగ్నల్‌గడ్డ వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని దేశానికి అందించారన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి జడ్చర్ల మునిసిపల్ చైర్‌పర్సన్ పుష్పలత నివాళి అర్పించారు. జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ విగ్రహానికి ప్రిన్సిపల్ డాక్టర్ సుకన్య నివాళి అర్పించారు. మాచారంలో అంబేడ్కర్ చిత్రపటానికి బాదేపల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాజేందర్‌గౌడ్ నివాళి అర్పించారు. దేవరకద్ర మండల కేంద్రంలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మాజీ మార్కెట్ చైర్మన్ అంజనేయులు, కాంగ్రెస్ నాయకులు, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు రాజు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. భూత్పూర్ చౌరస్తాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీఆర్ఎస్ నాయకులు మురళీధర్‌గౌడ్ నారాయణగౌడ్, ప్రేమ్ కుమార్, నర్సింహులు యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నవీన్‌గౌడ్, బోరింగ్ నర్సిములు, యాదయ్య పాల్గొన్నారు. చిన్నచింతకుంట మండలం నెల్లికొండిలో అంబేడ్కర్ యువజన సంఘం నాయకుడు గణేష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ సర్పంచ్ వెంకటేష్, కృష్ణకుమార్‌రెడ్డి, వెంకటన్న గౌడ్, రమేష్ పాల్గొన్నారు. మిడ్జిల్ మండల కేంద్రంలో అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామంలో టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. చిన్నదర్పల్లిలో టీ ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళి అర్పించారు. బీజేపీ మండల నాయకుడు రఘురాంగౌడ్, చెన్నకేశవులు, నర్సింహులు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం మాచన్‌పల్లి, ధర్మాపూర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. అడ్డాకుల మండల కేంద్రంలో సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు.

బాల్యం నుంచే అవమానాలు

పాలమూరు : బాల్యం నుంచే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అవమానాలు, ఛీత్కారాలు ఎదుర్కొన్నాడని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాయికంటి రాందాసు అన్నారు. అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కళా భవనం ప్రాంగణాన్ని కాపాడుకుందామని ఎమ్మెల్యే, ఎంపీలకు విన్నవించినా స్పందించకపోవటం సరికాదన్నారు. ఉమ్మడి జిల్లా అంబేడ్కర్ జాతర కమిటీ అధ్యక్షుడు పరమేశ్వర్, రాందాసు, రమేష్, లక్ష్మీకాంత్, శ్రీనివాస్, అశోక్, రమేష్, తిరుమలయ్య, గోపాల్, శ్రీవల్లి, నాగన్న, శ్రీహరి, పురుషోత్తం, బాలయ్య, నరసింహులు, పవన్‌కుమార్, కొండయ్య పాల్గొన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మాణిక్యంరాజు, కుర్మయ్య అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు. ఆదివిష్ణువర్ధన్, రాజు, జహంగీర్, గోపాలస్వామి, మనోహర్, శ్రీనివాసులు పాల్గొన్నారు. తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి నరసింహయ్య, మాలల చైతన్య సమితి వ్యవస్థాపకుడు కేశవులు ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

హోంగార్డుల సేవలు కీలకం : ఎస్పీ



ప్రశంసాపత్రాలు అందుకున్న హోంగార్డులతో ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ న్యూటౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : విపత్తుల సమయంలో హోంగార్డుల సేవలు కీలకమని ఎస్పీ జానకి పేర్కొన్నారు. హోంగార్డుల 63వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయం మైదానంలో హోంగార్డులు కవాతు నిర్వహించగా, ఎస్పీ హాజరై మాట్లాడారు. హోంగార్డులు ప్రజల రక్షణ, భద్రత, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, ట్రాఫిక్ నియంత్రణ, విపత్తుల సమయంలో అందిస్తున్న సహాయక చర్యలు కీలకమన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీతో ప్రజల మధ్య పనిచేస్తున్న హోంగార్డుల కృషి పోలీస్ విభాగానికి అత్యంత బలమైన అండగా నిలుస్తుందన్నారు. జిల్లాలో 208 మంది హోంగార్డులు ప్రజల భద్రత కోసం అంకితభావంతో పని చేయడం గర్వకారణమన్నారు. సీనియర్ హోంగార్డులు శివరాములు, సుశీలను శాలువాతో సత్కరించారు. వెల్ఫేర్ విభాగం ఆధ్వర్యంలో చనిపోయిన హోంగార్డుల కుటుంబ సభ్యులకు, హోంగార్డుల పిల్లల వివాహానికి, చదువులకు ఆర్థిక సాయం అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన 40 మంది హోంగార్డులకు ప్రశంసా ప్రతాలు అందించారు. అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, డీస్పీ వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, ఆర్‌ఐలు కృష్ణయ్య, నగేష్ పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం



ర్యాలీని ప్రారంభిస్తున్న అధికారులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని ఏసీబీ డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ పిలుపునిచ్చారు. అవినీతి నిరోధక వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అవినీతి అరికట్టడంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో ఎన్నికల నియమాలు కట్టుదిట్టం

మిడ్జిల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం, ఖర్చు, వాహనాల వినియోగంపై కఠిన నిబంధనలు అమల్లోకి వచ్చాయని తహసీల్దార్, ఎన్నికల అధికారి యూపీ రాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్పంచ్ అభ్యర్థికి ఒకే వాహన పర్మిట్ అనుమతి, వార్డు మెంబర్లకు వాహన అనుమతి లేదని తెలిపారు. వాహన పర్మిట్‌కు అనుగుణంగా ఎన్నికల ప్రచారం కొనసాగించాలన్నారు. లౌడ్ స్పీకర్ల వినియోగానికి మహబూబ్‌నగర్ డీఎస్పీ అనుమతి తప్పనిసరి అని శబ్ద పరిమితి పగలు 55 డెసిబెల్స్, రాత్రి 45 డెసిబెల్స్‌కు మించకూడదన్నారు. ప్రచార సమయంలో పోస్టర్లు, పంప్లేట్లు, వాల్ పెయింటింగ్స్‌పై ప్రింటర్ పేరు, చిరునామా, కాపీల సంఖ్య తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎన్నికల ఖర్చుకూడా ఖచ్చితమైన పరిమితుల్లోనే చేయాలన్నారు. సర్పంచ్ అభ్యర్థి 5వేలకు పైగా జనాభా ఉంటే రూ. 2.50 లక్షలు, 5వేల లోపు జనాభా ఉంటే రూ.1.50 లక్షలు, వార్డు సభ్యుడు 5వేలకు పైగా జనాభా రూ.50 వేలు, 5వేల లోపు ఉంటే రూ.30 వేలు ఖర్చు చేయాలన్నారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే ఫ్లైంబోవర్ చర్యలు సహా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచారం 12-12-2025 ఉదయం 10 గంటల వరకు, పోలింగ్‌కు 44గంటల ముందు నిలిపివేయాలని సూచించారు. ఎన్నికల అధికారులతో శాంతంగా, మర్యాదగా ప్రవర్తించాలని అభ్యర్థులకు సూచించారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలంటూ విజ్ఞప్తి చేశారు.

హనుమాన్ చాలీసా పారాయణం

జడ్చర్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని విద్యానగర్‌కాలనీలోని శ్రీ సంతోషి మాత ఆలయంలో శనివారం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో 45 రోజులుగా సాగిన హనుమాన్ చాలీసా పారాయణం ముగింపు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి, సాహితిరెడ్డి, వజ్రలింగం, నాగరాజు, సంజీవగురూజీ, కనకప్ప, చలపతి, రాములు, బాలస్వామి, శోభన్‌బాబు, లవకుశ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి



రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కృష్ణ

మిడ్జిల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు, జనన విభాగం, వైద్య పరికరాల వినియోగాన్ని పరిశీలించి, మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని, తల్లి, పుట్టబోయే బిడ్డ ప్రదానం కాబట్టి తక్షణ సేవలందించడంలో అలసత్వం ఉండకూడదన్నారు. ఆసుపత్రి శుభ్రతపై దృష్టిపెట్టాలని, మందుల నిల్వ, రికార్డుల నిర్వహణ పటిష్టం చేయాలన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

గండీడ్/మహమ్మదాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం గండీడ్, మహమ్మదాబాద్ మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, మాట్లాడారు. తహసీల్దార్ విద్యాసాగర్‌డ్డి, ఎస్ఐ శేఖర్‌రెడ్డి ఉన్నారు.

అర్చరీ క్రీడాకారులకు అభినందన

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : క్రీడారంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నేడు హైదరాబాద్‌లోని కొల్లూరూ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి సీనియర్ అర్చరీ చాంపియన్ షిప్ టోర్నీకి ఎంపికైన జిల్లా క్రీడాకారులను శనివారం క్యాంప్ కార్యాలయంలో సన్మానించారు. మహమూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, అర్చరీ కోచ్ జ్ఞానేశ్వర్, అర్చరీ క్రీడాకారులు సమీక్ష, శరణి, సమీక్ష, అయేషసిద్దిఖ, సాయి మణిశ్వర్, శ్రావణి, కృతిక్‌శ్రీవాత్సవ్, స్మృతిసానిబ పాల్గొన్నారు.

హమాలీలపై చర్యలు తీసుకోవాలి

జడ్చర్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌కు ధాన్యం విక్రయానికి తీసుకొచ్చిన రైతులను కాంటాదారులు, హమాలీలు ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ శనివారం మార్కెట్ కార్యదర్శి అశ్వక్‌అహ్మద్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. మార్కెట్‌లో రైతులే కుప్పలుగా పోసుకున్న ధాన్యానికి హమాలీలు రైతుల నుంచి కూలి తీసుకోవద్దని కోరారు. టెండర్ ఫారం రాకముందే, రైతులకు ధర తెలుపకుండా బస్తాల్లో ధాన్యం నింపవద్దని, మద్యం తాగిన వారిని పనిలోకి తీసుకోవద్దని కోరారు. దడవయిల మాదిరిగా హమాలీలకు కూడా జమ్లింగ్ పద్ధతి అవలంబించాలని కోరారు. భారతీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంబీ బాలకృష్ణ, నాయకులు ముచ్చర్ల కృష్ణయ్య, బుక్క నవీన్, అమర్‌నాథ్‌గౌడ్, అంజమ్మ, పిట్టల నరేశ్, జగదీశ్ పాల్గొన్నారు.

ఆలయ ఆర్చిని ఢీ కొట్టిన లారీ

జడ్చర్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గంగాపురం గ్రామ ప్రధాన రహదారిపై ఉన్న ఆలయ ఆర్చిని శనివారం రాత్రి ఓ లారీ ఢీ కొట్టింది. దీంతో ఆర్చి ఓ వైపుకు ఒరిగి కూలేందుకు సిద్ధంగా ఉంది. గ్రామస్థుల కథనం ప్రకారం.. మండలంలోని మక్తపల్లి నుంచి గంగాపురం మీదుగా ధాన్యం లోడుతో దేవరకొండకు వెళ్లేందుకు ఉన్న లారీ ఆర్చిని ఢీ కొట్టగా ఓ వైపు ఒరగడంతో రాకపోకలను నిలిపివేశారు. ఆర్చిపై భాగంలో ఉన్న విగ్రహాలను తొలగించేందుకు గ్రామస్థులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

భూత్పూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీలోని అమిస్తాపూర్‌లో జాతీయ రహదారిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇందుకోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని శనివారం గ్రామస్థులు నేషనల్ హైవే అథార్టీ అధికారులను కలిసి, వినతి పత్రం అందజేశారు. కెంద్యాల నరేందర్, మట్టి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

గండీడ్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మొదటి విడతలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే మండలాల్లో ఓటరు స్లిప్పులు పంపిణీ పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ మధు సూదన్‌నాయక్ అన్నారు. శనివారం గండీడ్ తహసీల్దార్ కార్యాలయంలో వెబెక్స్ ద్వారా మొదటి విడతలో ఎన్నికలు జరిగే గండీడ్, మహమ్మదాబాద్, నవాబ్‌పేట్, రాజాపూర్, మహబూబ్‌నగర్ రూరల్ మండలాల తహసీల్దార్లతో మాట్లాడారు. ఆయా మండలాల్లో బీఎల్‌వోలు వారి పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల ఇంటింటికీ తిరిగి పంపిణీ చేయాలని, ఒక వేళ ఓటర్లు అందుబాటులో లేకున్నా మరుసటి రోజు వెళ్లాలన్నారు. అది లేకుంటే ఎన్నికలు జరిగే రోజు పోలింగ్ సెంటర్ల వద్ద నేరుగా వారికే అందించాలని, ఓటర్ స్లిప్పులు ఇచ్చి రసీదుపై సంతకం తీసుకోవాలన్నారు.

రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి దేవకద్ర, చింతకుంట, కౌకుంట్ల, కోయిలకొండ, మిడ్జిల్, హన్వాడ మండలాలకు సంబంధించిన రెండో విడత ర్యాండమైజేషన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు కాత్యాయిని దేవి సమక్షంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ విధులు కేటాయించిన పోలింగ్ సిబ్బందికి సకాలంలో నియామక ఉత్తర్వులు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా అంతరాయాలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. రెండో దశ ఎన్నికలు జరిగే మండలాల్లోని 151 జీపీలు, 1334 వార్డులకు కలిపి 20 శాతం రిజర్వ్ సిబ్బందితో కలిసి 1,601 పీవోలకు, 1,902 వోపీవోలకు మొత్తం 3,503 మందికి టీ పోల్ పోర్టల్ సాఫ్ట్‌వేర్ ద్వారా ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు వివరించారు. ఆర్డీవో నవీన్ పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజేతోనే జర్నలిస్టుల సంక్షేమం



అధ్యక్షుడు కాటం నాగరాజు



ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి

మహబూబ్‌నగర్ న్యూటౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : 70 ఏళ్లుగా జర్నలిస్టుల పక్షాన టీయూడబ్ల్యూజే పోరాటం చేస్తోందని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సురవరం ప్రతాప్‌రెడ్డి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కాటం నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా సతీష్ రెడ్డి, కోశాధికారిగా జిల్లె రఘు, ఉపాధ్యక్షులుగా పవన్‌కుమార్‌రెడ్డి, కరణం భాస్కర్ రావు, ఐలమోని శేఖర్, సంయుక్త కార్యదర్శులుగా రవీందర్‌గౌడ్, ఎండీ జాఫర్, ప్రభాకర్, గోకులం వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్, వేణు గోపాలచారి, గొడుగు వెంకటయ్య, వీరాజి, శేఖర్, శివ ప్రసాద్‌గౌడ్, శేఖర్, అనిల్ కుమార్, శివకుమార్, వెంకటేష్‌గౌడ్, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ, వేణు, మాణిక్‌రావు, చంద్రశేఖర్‌గౌడ్, కొత్త గోపాల్ ఎన్నికయ్యారు. అంతకుముందు ఎన్నికల అధికారి బాలస్వామి, మాజీ అధ్యక్షుడు దండు దత్తాత్రేయ, కన్వీనర్ విజయరాజు, ప్రశాంత్ మాట్లాడారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ న్యూటౌన్/దేవరకద్ర, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : అయ్యప్ప నామస్మరణతో నగరంలోని వేపూరిగేరి మార్మోగింది. అయ్యప్ప మాలధారణ భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక మహా పడిపూజ శనివారం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, శ్రీనివాస్, నాగరాజు, హన్వేష్ గురుస్వామి, యాదయ్య, ముత్యం, రాజు పాల్గొన్నారు. అదే విధంగా దేవరకద్ర మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో కర్ణం రాజు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు పడిపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అంతకుముందు అయ్యప్ప స్వామి శోభాయాత్రను భజనలు, నృత్యాలు చేస్తూ కనుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు బాల్‌రాజు, శ్రీకాంత్‌యాదవ్, యాదయ్య, ఆంజనేయులు, రాజు, అరుణ్, వెంకటేష్, రాకేష్, రఘు, రాము, రవి పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

దేవరకద్ర, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్న రాజమూర్ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. దీంతో శనివారం జాతర మైదానం భక్తులతో కళకలలాడింది. ఉత్సవాల్లో భాగంగా నిత్యం పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. స్వామి వారికి భక్తులు దాసంగాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. సాయంత్రం స్వామి వారి పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో శ్యాంసుందర్ చారి, చైర్మన్ గోపాలచారి, అర్చకులు రాఘవేంద్రచారి, అన్వేష చారి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ స్థానాల్లో బీసీలను గెలిపించండి



మాట్లాడుతున్న రాచాల యుగేందర్‌గౌడ్

పాలమూరు, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలనే గెలిపించాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని పార్టీలు తమ మద్దతుదారుల జాబితాను ప్రకటించాలన్నారు. సాయిఈశ్వరాచారిది ముమ్మాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హత్యగానే అభివర్ణించారు. ఉమ్మడి జిల్లాలోని బీసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. చట్టబద్ధంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ విషయంలో అన్యాయం జరగటంతోనే సాయిఈశ్వరాచారి ఆత్మహత్య చేసుకున్నారని, ఈ ఘటనతోనైనా ప్రభుత్వాలు దిగిరావాలని పిలుపునిచ్చారు. ఈశ్వరాచారి కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తే 5380 సర్పంచ్ స్థానాలు బీసీలకు దక్కేవని, రిజర్వేషన్లు 17శాతానికి తగ్గడంతో బీసీలు రాజకీయంగా నష్టపోతున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఐదు డీసీసీ స్థానాలకు కేవలం ఒక్కటే బీసీలకు ఇచ్చారని అభ్యంతరం వ్యక్తం చేశారు. సమావేశంలో భరత్, వీవీగౌడ్, అంజన్నయాదవ్, ధర్మేంద్రసాగర్, రమేష్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్క్రూట్నీలో నామినేషన్ల తిరస్కరణ

జడ్చర్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్నపల్లి గ్రామ పంచాయతీ వార్డుల బరిలో నిలిచిన నలుగురు అభ్యర్థుల నామినేషన్లను శనివారం నిర్వహించిన స్క్రూటీన్‌లో రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. వార్డుల బరిలో నిలిచిన అభ్యర్థులలో.. అభ్యర్థి సంతకం వద్ద సాక్షి సంతకం, సాక్షి సంతకం వద్ద అభ్యర్థి సంతకం పెట్టడంతో ఒక నామినేషన్, నో డ్యూస్ సర్టిఫికెట్ లేకపోవడంతో ఒకటి, ఇద్దరు సాక్షి సంతకాలు లేకపోవడంతో ఒకటి, నామినేషన్‌లో సంతకం చేయని కారణంగా మరో అభ్యర్థి నామినేషన్‌ను ఎన్నికల అధికారి తిరస్కరించారు. తాను నోడ్యూస్ సర్టిఫికెట్ నామినేషన్‌తో పాటు ఇచ్చానని, రశీదుతో పాటు తిరిగి ఇవ్వడంతో తీసుకెళ్లానంటూ రిటర్నింగ్ అధికారితో సదరు అభ్యర్థి వాగ్వివాదానికి దిగారు. నామినేషన్‌లను తిరస్కరించిన వాటికి ఆర్డీవో వద్ద అప్పీల్ చేసుకోవచ్చని రిటర్నింగ్ అధికారి సూచించారు.

● మూసాపేట : అడ్డాకుల మండలంలో 17 గ్రామ పంచాయతీలకు 90 సర్పంచు నామినేషన్లు, వార్డు సభ్యులుగా 377 నామినేషన్లు సరైనవిగా గుర్తించినట్లు ఎంపీడీవో సద్గుణ తెలిపారు. మూసాపేట మండలంలో 15 గ్రామ పంచాయతీలకు 69 సర్పంచు, 350 వార్డు సభ్యులకు నామినేషన్ పత్రాలను ఖరారు చేసినట్లు ఎంపీడీవో కృష్ణయ్య తెలిపారు.

● హన్వాడ : మండలంలోని మాధారంలో ఒకే వ్యక్తి రెండు వార్డులకు నామినేషన్లు వేశారు. నామినేషన్ల ఉపసంహరణ వరకు ఒక నామినేషన్ ఉండాలి. కాని శనివారం మధ్యాహ్నం 3 గంటల లోపు రెండు నామినేషన్లు ఉండడంతో రెండింటిని ఎన్నికల అధికారి తిరస్కరించారు. 5, 7వ వార్డులకు అనూష రెండు నామినేషన్లు వేసింది. సమయానికి ఉపసంహరించుకోనందున తిరస్కరించినట్లు ఎంపీడీవో తెలిపారు. దీంతో ఆ రెండు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. 35 గ్రామ పంచాయతీలో ఒక గ్రామం ఏకగ్రీవం కాగా, 34 గ్రామ పంచాయతీలకు 122 మంది పోటీలో నిలిచారు. 302 వార్డులు ఉండగా అందులో 56 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. రెండు వార్డులకు నామినేషన్లు వేయలేదు. 244 వార్డులకు 665 మంది పోటీలో నిలిచారు.